అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 310 | 21-12-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

### కెసిఆర్ అధ్యక్షతన నేడు

# బీఆర్ఎస్ శాసనసభా పక్షం భేటీ

నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం

మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

2 లో..



### పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్

# పోస్ట్‌మార్టమ్

## 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం

ఆధారాలు రాబట్టే యత్నాల్లో అధికారులు

2

### బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన

# అవసరం ఏముంది

### కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్ల తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.




### పంచాయితీ ఫలితాలలో

# రేవంత్ డంగ్

ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే

కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు

తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

2 లో..



2

# రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

అప్పుడు మిమ్మలను డ్యాన్స్ ఆడిస్తాం

కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు

# నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్



హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసు లు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు.



# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

అప్రమత్తంగా ఉండాల్సిందే

ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జనార్

6 లో..



# బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

6 లో..



# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల

ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

2 లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం

### ఆధారాలు రాబట్టే యత్నాల్లో అధికారులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

### పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల

### ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిట లైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

### అప్పుడు మిమ్ములను డ్యాన్స్ ఆడిస్తాం

### కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం'అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సీఎం రేవంత్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీతో కాంగ్రెస్ మోసం చేసిందని, సంక్షేమ నిధులు ఎమ్మెల్యేల ఇళ్ల నుంచి వస్తున్నాయా అని ప్రశ్నించారు. సచివాలయం, ప్రజాభవన్ బాగాలేవని కాంగ్రెస్ అంటోంది.. మరి.. రోజూ అక్కడే ఎందుకు కూర్చొంటారని తలసాని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి దరిద్రమైన ప్రభుత్వం చూడలేదని తలసాని అన్నారు. రాష్ట్రంలో 25 ఏళ్ల వరకు కాంగ్రెస్ అనే మాటే రాదని తలసాని జోస్యం చెప్పారు.

## కాసిపేట శివారులో పెద్దపులి సంచారం

### అప్రమత్తంగా ఉండాలంటూ దండోరా

మంచిర్యాల

:మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

### నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

### ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం

### మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టాం÷–ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# పంచాయితీ ఫలితాలలో రేవంత్ డంగ్

### ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే

### కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు

### తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**





ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు.్గ ÷నాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో్గ ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.





# నల్లగొండలో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయలేదా?

## స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలో సమన్వయ లోపం

### రాజగోపాల్ రెడ్డి తీరుపై మరోమారు చర్చ

**నల్లగొండ,**

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా దెబ్బతిన్న జిల్లాల్లో నల్లగొండ కూడా ఉంది. ఇక్కడి ఎమ్మెల్యలే÷–లో అనైక్యత ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎవరికి వారే అన్న చందంగా సాగడంతో ఈ జిల్లాల్లో అనేక గ్రామాలను కాంగ్రెస్ కోల్పోయింది. ఇద్దరు మంత్రులు ఉన్నా పట్టుదలగా పనిచేసినట్లుగా కనిపించలేదు. ఇదే విషయమై పిసిసి భేటీలో చర్చించారు. రెబల్‌గా ఉంటున్న రాజగోపాల్ రెడ్డి కూడా సరిగా పనిచేయలేకపోయారు. ఆయన మంత్రిపదవిపై ఆశపెట్టుకుని రాకపోయేసరికి సైలెంట్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కొరకరాని కొయ్యగా మారారని పార్టీలో ప్రచారం ఉంది. మంత్రివర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశించినా తీసుకోలేదని ఆయన సన్నిహితులు వాపోతున్నారు. ఆయనకు మనం మంత్రి పదవి హామీ ఇచ్చారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలప్పుడు పార్టీ గెలుపునకు సహకరించారు' అని రాహుల్ గుర్తుచేసినట్టు సమాచారం. సామాజిక సమీకరణాలను సమీక్షించి, వీలైనంత త్వరలో రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు రాహుల్ సూచించినట్టు తెలిసింది. రెండో పర్యాయం జరిగిన మంత్రివర్గ విస్తరణలో తనకు బెర్తు ఖాయమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భావించారు. ఆ మేరకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి సంకేతాలు అందటంతో ఆయన సన్నిహితులు ప్లెక్సీలు, దండలు, బ్యాండ్‌బాజాలు సిద్ధం చేసుకున్నారు. కానీ అదే సమయంలో ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అడ్డు తగులుతూ.. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానానికి లేఖ రాశారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఈ లేఖ రాయించారని రాజగోపాల్‌రెడ్డి అనేక సందర్భాల్లో తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇక అప్పటినుంచి ఆయన నేరుగా సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పదునైన విమర్శలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పెద్దగా పనిచేయలేదన్న ప్రచారం కూడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి నిరంతరం విమర్శనాస్త్రాలు సంధిస్తున్న నేపథ్యంలో సీఎం సన్నిహితవర్గం రంగంలోకి దిగింది. రాజగోపాల్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. రాజగోపాల్‌రెడ్డి సీఎంకు వ్యతిరేకంగా మాట్లాడిన ఆడియోలు, వీడియో క్లిప్పింగులు, పత్రికా వార్తలను సేకరించి ఏఐసీసీకి పంపినట్టు సమాచారం. తమకు అనుకూలంగా ఉన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ద్వారా రాజగోపాల్‌రెడ్డి మీద క్రమశిక్షణ చర్యలకు ఒత్తిడి చేయించినట్టు తెలిసింది. మంత్రిపదవి విషయంలో ఇప్పటికే వారి కుటుంబం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారని, ఉమ్మడి నల్లగొండలో ఇద్దరు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే క్యాబినెట్‌లో ఉన్నారని కేసీ వివరించినట్టు సమాచారం. సామాజికవర్గాలను సమీక్షించి రాజగోపాల్‌రెడ్డిని సర్దుబాటు చేయాలని, తెలంగాణ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించినట్టు తెలిసింది. దీంతో ఈ విషయంలో ఇంకా ఎటూ తేల్చలేకపోతున్నారని సమాచారం.



# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

### అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ

**న్యూయార్క్,**

అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి



వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి

**న్యూయార్క్,**

సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్‌ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

# తిరుమలలో అధ్యయనోత్సవాలు



**తిరుమల,**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పరిమితికి మించి ఇసుక తరలింపు

## మూడు లారీలను సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్

**కాకినాడ,**

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జరిగిన ఈ తనిఖీల వివరాలను టాస్క్ ఫోర్స్ ఎస్సై కే. ఆంజనేయులు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన మూడు లారీలు, సీతానగరం మండలం రఘుదేవపురం ర్యాంపు మీదుగా వెళ్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద అడ్డుకున్నారు. ఈ లారీలలో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఇది తీవ్ర ఉల్లంఘన కావడంతో లారీలను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 43, 49 ప్రకారం ఇసుక రవాణాలో కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు, నిల్వ, రవాణాపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తురది. రవాణా సమయంలో లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశిరచిన పరిమితిలోనే లోడు ఉండాలి. అక్రమ రవాణా, నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు విధించాల్సిన జరిమానాలు, వాహనాల సీజింగ్, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే ఈ జీవోల ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్సై స్పష్టం చేశారు. అనుమతించిన దానికంటే ఎక్కువ లోడుతో ప్రయాణించే వాహనాలపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

## 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

### సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మున్సిపల్ కార్మికులపై దాడులా?

**బాపట్ల,**

నెల్లూరులో మునిసిపల్ కార్మికుల పై దాడులు జరుగుతున్న కనీసం మంత్రి నారాయణ దాడులను అరికట్టకపోగా కనీసం స్పందించకపోవటం అమానుషం అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం.వసంతరావులు అన్నారు. మునిసిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చీరాల మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత సమ్మె కాలుపు ఒప్పందాలు అమలు చేయాలనీ కోరుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం గత 41 రోజులుగా ఆందోళన చేపడుతున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడమే కాకుండా కార్మికులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మున్సిపల్ పనులను అవుట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించడం తక్షణమే ఆపాలని సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత, హక్కులను కల్పించాలని కోరారు. మునిసిపల్ శాఖ మంత్రి తక్షణమే స్పందించి అధికారులతో, కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు గుంటగాని ఇమ్మానియెల్, వై. సింగయ్య, చీరాల మునిసిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగర్, నాగరాజు, స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

### ఎపిఎన్జీవో నేత అకాల మరణం

కాకినాడ,

చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ, విద్యా సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న డొంక విజయ్ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతను ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్నారు. విజయ్ అకాల మరణం పట్ల సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. విజయ్ కు భార్య ఒక కుమారుడు ఉన్నారు. వీరి సొంత ఊరు నిడదవోలు, నిడదవోలు రూరల్ లో 5 సంవత్సరముల కాలంగా విజయ్ తన విధులు పట్ల అంకితభావాన్ని, సేవ దృక్పథంను కనబరిచి ఎంతో మంది అభిమానం సంపాదించుకున్నారు. ఇటీవల 2025 జూలై ట్రాన్స్‌ఫర్స్‌లో నిడదవోలు మండలం నుండి చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

# శబరిమల బంగారం మాయం కేసు

## ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత

**తిరువనంతపురం,**

శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు



ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ



ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించేందుకు ఇల్లందు నుంచి మరో పోరాటం మొదలు కావాలి.

**మడత వెంకట గౌడు కు రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా నియామకం పై హర్షం.**

**మడత అభినందన అండ్ ఉద్యమ కార్యాచరణ సదస్సులో జాతీయ బిసి సంక్షేమ సంఘాల అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్.**

**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు నుండే 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు మరో తెలంగాణ పోరాటం మాదిరి బీసీ ఉద్యమం ప్రారంభం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఎక్తా హౌస్ ప్రాంగణంలో ఇల్లందు





మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ కు అభినందన అండ్ ఉద్యమ కార్యాచరణ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఇల్లెందు శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బీసీల మీద వున్న అభిమానంతో రెడ్డి బిడ్డయి కూడా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయమైన వాటా 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని ప్రకటించి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపారని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపిన బిల్లును తొక్కి పట్టి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని అందులో బీసీ కేంద్రమంత్రి ఉన్నప్పటికీ బీసీలకు మద్దతు ఇవ్వలేదని శాసనసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లాలో ఉన్న నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలము 42% బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలుపుతామని అందుకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు తెలంగాణ బిసి సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9శాతం ఉన్న ఓసీలు ముఖ్యమంత్రులైతే 60 శాతం ఉన్న బీసీలు మంత్రులు ముఖ్యమంత్రులు ఎందుకు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి గవర్నర్ కి పంపడం బాగానే ఉందని అంతటితో సరిపోదని అఖిలపక్షాన్ని ఢిల్లీలో వున్న ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు తీసుకెళ్లాలని బీసీ సంఘాలు కోరినప్పటికి సీఎం60 శాతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పని చేయలేదని ఆయన వాపోయారు. పార్లమెంటు సమావేశాలు 90 రోజులు జరిగినప్పటికీ 60 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్ గురించి రాహుల్ గాంధీ మాట్లాడలేదని ఆయన తెలిపారు. సబ్బండ బీసీల ప్రజలందరూ మౌనంగా ఉంటే బీసీలకు రాజ్యాధికారం ఎన్నటికీ రాదని పోరాడితేనే 42 శాతం రిజర్వేషన్ సాధిస్తేనే మన బిడ్డలకు ఎక్కువ ఉద్యోగాలు రాజకీయాలలో సర్పంచులు ఎమ్మెల్యేలు ఎంపీటీసీలు మంత్రులు ముఖ్యమంత్రులు అయ్యేందుకు ఎక్కువ రిజర్వేషన్ లభిస్తాయని ఆయన తెలిపారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒక్క బీసీ మంత్రి ఉన్నాడా ఒక్క బీసీ ఎమ్మెల్యే ఉన్నాడా అని ఆయన ప్రశ్నించారు. ఖమ్మంలోనూ రాష్ట్రంలోను బీసీలకు సామాజిక న్యాయం అందడం లేదని ఆయన తెలిపారు. స్థానిక సంస్థలలో పార్టీల గుర్తులు కాకుండా వ్యక్తిగత గుర్తులతో బీసీలు అధిక శాతం స్థానాలు సంపాదించారని తెలిపారు. ఇప్పటికైనా బీసీలకు తగు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపించినప్పటికీ ఈ బిల్లును తొక్కి పట్టిన బిజెపి నరేంద్ర మోడీ వద్దకు అఖిలపక్షాన్ని ఇప్పటికైనా ఢిల్లీకి తీసుకెళ్లాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నరేంద్ర మోడీ ఇంటి ముందు కూర్చొబెట్టి రాహుల్ గాంధీ చెడుగుడు ఆడాలని వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా ఎన్నుకోబడిన మడత వెంకట్ గౌడ్ కు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శాలువా కప్పి బొకే చేతికి అందించి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 20 కుల సంఘాల బాధ్యులు, 18 వివిధ వృత్తుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు బీసీల ఐక్య వేదిక నాయకులు దండు రామచంద్ర యాదవ్, మునుగునూరి రమేష్ గౌడ్, దండు సారయ్య ముదిరాజ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భానోతు రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడతరమ, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ నాయకులు భాస శ్రీను, బంధం నాగయ్య, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, ప్రజా పంద మాస్ లైన్ నాయకులు షేక్ యాకూబ్ షావలి, బంజారా ఉపాధ్యాయ నేత లక్ష్మణ్ నాయక్, సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

జిల్లా కలెక్టర్ సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదా యంలోని గ్రీవెన్స్ హాల్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని , ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



## గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

నీ ధర్మమే నీకు దారి చూపిస్తుందని, నీ సత్యమే నీకు సహాయం చేస్తుందని, నీ మౌనమే నీకు మేలు చేస్తుందని, నీ సాధననే నీకు సాదించి చూపుతుందని, రాయిపల్లి (డి) గ్రామ



ప్రజలు 5 సంవత్సరాలు సేవ చేసేందుకు అవకాశం కల్పించారని సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి విజయం సాధించిన మరుసటి రోజు నుండే తమ సొంత ఖర్చులతో తమ ఊరు బాగు కోసం హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తాము దగ్గరుండి పరిష్కారిస్తానని, కలిసి ఉంటే కలదు సుఖం, అందరిలోనూ మనం.. మనంలో అందరు అంకిత భావంతో ఉండి ఐక్యమత్యంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో క్రేన్ సహాయంతో హైమాక్స్ లైట్లను బిగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి దాస్, విఠల్ రెడ్డి, నిరంజన్, మోహన్, కొనాపురం శ్రీనివాస్ పాటిల్, కల్లు వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాలు పరిశీలించి సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాలాల్ పవార్

**అక్షర కలం సూర్యాపేట**

రోడ్డు ప్రమాదాలు నివారణ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లకు సంబంధించిరోడ్డు భద్రత చర్యల్లో భాగంగా రోడ్డు ప్రమాద స్థలాలు, బ్లాక్ స్పాట్స్ ను జిల్లా ఎస్పీ కె.నరసింహా తో కలిసి జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు.రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ఈరోజు సూర్యాపేట లోకల్ పరిధి జాతీయ రహదారి 65 పై గల ఈనాడు ఆఫీస్, కేంద్ర గిడ్డంగుల సంస్థ, సువిన్ ఫార్మా దగ్గర, కొత్త మార్కెట్ యార్డు వెళ్ళు జంక్షన్ వద్ద, ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర,



కొత్త బస్టాండు, హైటెక్ బస్టాండ్, అంజనాపూరి కాలనీ, జనగామ క్రాస్ రోడ్, ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాద స్థలాలు బ్లాక్ స్పాట్స్ ను సంబంధిత అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమన్వయంగా కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రమాద స్థలాల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద, మూలల వద్ద, గ్రామాల వద్ద హెచ్చరిక బోర్డులను, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగడానికి గల కారణాలను





అధ్యయనం చేసి ఇంజనీరింగ్ లోపాలను సవరించాలని, లైటింగ్ ఏర్పాటు చేయడం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ పాటించడం, పొదలు, చెట్ల కొమ్మలు తొలగించడం, రోడ్డు పాడైన చోట మెటల్ వేయించడం, బ్లీంకింగ్ లైట్స్ పెట్టించడం లాంటి చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కమిటీలు ప్రమాదాల నివారణకు పటిష్టంగా కృషి చేయాలని ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, నేషనల్ హైవే రెసిడెంట్ ఇంజనీర్ మాలాద్రి నాయుడు, టౌన్ సిఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఎంవిఐలు ఆదిత్య, జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం**

**హైదరాబాద్,**

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

## గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అభివృద్ధి

**శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై పాత వంతెన కూల్చివేత**


**కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**గుంటూరు,**

గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై ఉన్న పాత వంతెనను కూల్చివేసే పనులను ఒక ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. ఈ పనులు పూర్తి కావడానికి 6 రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా వేశారన్నారు. అలాగే, ఫ్లై ఓవర్ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పక్రియను వేగవంతం చేస్తామని మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. నందివెలుగు వంతెన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. పలకలూరు, ఇన్నర్ రింగ్ రోడ్ ఆర్‌ఓబీల నిర్మాణ పనులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొదలవుతాయని తెలిపారు.గుంటూరు శ్యామలా నగర్ వద్ద ఆర్‌ఓబీ కోసం అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉందని, దీనిపై యజమానులతో చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి చెప్పారు. గుంటూరు శివారులోని మొండిగేటు వద్ద డ్రెయినేజీ వ్యవస్థ కోసం రూ.6 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు.అలాగే, గుంటూరు రైల్వే స్టేషన్ అండర్ పాస్‌లోకి వర్షపు నీరు చేరకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పెమ్మసాని తెలిపారు. తెనాలిలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేందుకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరిక మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని పెమ్మసాని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులతో గుంటూరు జిల్లా రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుత ుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# మెక్‌గ్రాత్ రికార్డును బద్దలుకొట్టిన నాథన్ లియాన్

స్పిన్ మాంత్రికుడు నాథన్ లైయన్ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో యాషెస్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన లైయన్, ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి గ్లెన్ మెక్‌గ్రాత్ (563 వికెట్లు) రికార్డును తుడిచిపెట్టేశాడు. ఈ మ్యాచ్‌కు ముందు లైయన్ 562 వికెట్లతో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో మొదట ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అవతరించాడు.ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ (708 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు లైయన్ రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లైయన్ ప్రస్తుతం ఆరో స్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి, 563 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 29 ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు పడగొట్టాడు.







# ఆపరేషన్ ఐపీఎల్..

ఈ ఏడాది పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. పెహల్గామ్ ఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ని భారత్ వణికించింది. అదే రీతిలో అటు మహిళలు, పురుషుల క్రికెట్‌లో కూడా పాకిస్థాన్‌పై టీమ్‌ఇండియా ఆధిపత్యం చలాయించింది. ఇప్పుడు మరోసారి పాకిస్థాన్‌కు మరో గట్టి దెబ్బ తగిలింది. అది బీసీసీఐ నిర్వహించే ఐపీఎల్ రూపంలో. మంగళవారం అనగా డిసెంబరు 16న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)ను చిక్కుల్లోకి నెట్టేసింది. వచ్చే ఏడాది ఒకే సమయంలో అనగా మార్చి 2026లో ఈ రెండు లీగ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించిన 11 మంది విదేశీ ఆటగాళ్లను ఇప్పుడు ఐపీఎల్ ఎగరేసుకుపోయింది. దీని ఫలితంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సుమారు రూ.27.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వేదికగా జరుగుతోన్న సూపర్ లీగ్‌లోని వివిధ జట్ల తరపున ఆడుతున్న 11 మంది కీలక ఆటగాళ్లను ఐపీఎల్ యాజమాన్యాలు నిన్న జరిగిన వేలంలో భారీ ధరలకు దక్కించుకున్నాయి. ఇందులో 10 మందిని వేలంలో కొనగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ ముందే రిటైన్ చేసుకుంది.నివేదికల ప్రకారం.. ఐపీఎల్, పీఎస్‌ఎల్ రెండు సీజన్లు కూడా వచ్చే ఏడాది మార్చి 26 నుండే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఒకే సమయంలో రెండు లీగ్‌లు పోటీ పడితే, ఆటగాళ్లు సహజంగానే ఆర్థికంగా లాభదాయకమైన, ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌ను వదిలి ఐపీఎల్‌ను ఎంచుకోవడం వల్ల పాకిస్థాన్ లీగ్ తన కళను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది పీఎస్‌ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో పీఎస్‌ఎల్ నిర్వాహకులు దిద్దుబాటు చర్యలు మొదలుపెడుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు చెందిన క్వెట్టా గ్లాడియేటర్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ వంటి జట్లు తమ ప్రధాన విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం వల్ల ఆ జట్లు భారీగా బలహీనపడ్డాయి. ఇప్పుడు ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కొత్త ఆటగాళ్లను వెతుక్కోవడం పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీలకు పెద్ద సవాలుగా మారింది.

# తెల్లని దుస్తుల్లో మెరిసిపోతున్న స్మృతి మంధాన

భారత మహిళా స్టార్ క్రికెటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోషల్ మీడియాలో తన తాజా ఫోటోలతో సందడి చేస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్మృతి మంధాన.. తెల్లటి వన్-పీస్ డ్రెస్‌లో ఎంతో అందంగా కనిపించింది. బుగ్గపై డింపుల్, ముఖంలో చిరునవ్వుతో ఉన్న ఆమె ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.గత నెలలో స్మృతి మంధాన వ్యక్తిగత జీవితంలో కొన్ని ఒడిదుడుకలు ఎదురైన విషయం తెలిసిందే. పలాష్ ముచ్చల్‌తో వివాహం రద్దయిందని స్వయంగా స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ వార్త అభిమానులను కొంత ఆందోళనకు గురిచేసింది. అయితే కష్టకాలం నుంచి ఆమె వేగంగా కోలుకుంటోంది. "క్రికెట్టే నా సర్వస్వం, నా మొదటి ప్రేమ" అని ఆమె ఇటీవల పేర్కొంది. తాజా ఫోటోల్లో ఆమె ఉత్సాహంగా ఉండటం చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.క్రికెట్ మైదానంలో స్మృతి మంధాన సందడి మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ 21 నుండి భారత్, శ్రీలంక జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో స్మృతి కీలక పాత్ర పోషించనుంది. జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు సారథ్యం వహించనుంది.మహిళల ప్రీమియర్ లీగ్ మొదటి మ్యాచ్‌లోనే ఆసక్తికర పోరు జరగనుంది. జనవరి 9న యల్ ఛాలెంజర్స్ బెంగళూరు(స్మృతి మంధాన), ఇండియన్స్ (హర్మన్‌ప్రీత్ కౌర్) జట్లు తలపడనున్నాయి.



# నార్త్‌లో మ్యాచ్‌లు నిర్వహించొద్దు

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్**

ఉత్తర భారతదేశంలో డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు తీవ్ర పొగమంచు సమస్య ఉండటంతో ఆ కాలంలో అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించొద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ బీసీసీఐని కోరారు. ఆ సీజన్‌లో మ్యాచ్‌లు పెడితే అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతారని, ఇది క్రికెట్ ప్రేమికులను మోసం చేసినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు.ఉత్తర్?ప్రదేశ్?లోని లఖ్?నవూలో బుధవారం జరగాల్సిన భారత్ – దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ20 మ్యాచ్ తీవ్ర పొగమంచు కారణంగా టాస్ కూడా వేయకుండానే రద్దుకావడంపై థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎకానా స్టేడియాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ఆట కొనసాగించడం అసాధ్యమైంది. దీనితో ఉత్తర భారతంలో శీతాకాలంలో మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన శశి థరూర్ మాట్లాడుతూ, "డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో పొగమంచు సాధారణమే. ఆ సమయంలో బంతి కూడా కనిపించని పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఎలా నిర్వహిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. "నిన్న దేశం మొత్తం నిరాశకు గురైంది. భారత్ – దక్షిణాఫ్రికా మ్యాచ్ చూడాలని ఎదురు చూసిన అభిమానులు తీవ్రంగా బాధపడ్డారు. కాబట్టి నా వాదన ఒక్కటే. ఈ కాలంలో మ్యాచ్‌లను దక్షిణ భారతంలో నిర్వహించాలి" అని థరూర్ సూచించారు. "నా నియోజకవర్గమైన తిరువనంతపురంలో అద్భుతమైన స్టేడియం ఉంది. మేమంతా సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా ఉంటాయి. ఇక్కడికి వచ్చి మ్యాచ్‌లు ఆడండి" అని ఆయన అన్నారు. డిసెంబర్ చివర్లో మహిళల క్రికెట్ జట్టు తిరువనంతపురంలో ఆడబోతోందని గుర్తుచేసిన థరూర్, షెడ్యూలింగ్ చేస్తూ వాతావరణ పరిస్థితులను బీసీసీఐ తప్పకుండా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు."కేరళతో పాటు దక్షిణ భారతంలోని ఇతర ప్రాంతాల్లో ఈ తరహా పొగమంచు సమస్య ఉండదు. కాబట్టి డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలో మ్యాచ్‌లు వద్దు క్రికెట్ అభిమానులను మోసం చేయొద్దు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై బుధవారం రాత్రి సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో కూడా థరూర్ పోస్టు చేశారు. లఖ్?నవూలో ఏక్యూఐ 411గా ఉండగా, తిరువనంతపురంలో కేవలం 68 మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. "పొగమంచు కారణంగా మ్యాచ్ ప్రార ంభించలేకపోయారు. ముందే తిరువనంతపురంలో షెడ్యూల్ చేసి ఉంటే సమస్యే ఉండేది కాదు" విమర్శించారు.





# ఆ ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతమైన ప్రదర్శన

ఐపీఎల్ 2026 వేలంలో అనేక మంది దిగ్గజ ఆటగాళ్లను కొనుగోలు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఢిల్లీలో డీసీ స్కూల్ కప్‌ను నిర్వహిస్తుంది. ఈ టోర్నమెంట్‌లో ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ది ఇండియన్ స్కూల్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో బరాఖంబా స్కూల్ ఆఫ్ ఢిల్లీ జట్టు 394 పరుగులు చేసింది. బరాఖంబా స్కూల్‌కు చెందిన ఓపెనర్ తన్మయ్ చౌదరి కేవలం 74 బంతుల్లో 228 పరుగులు చేశాడు. ఈ ఆటగాడి స్ట్రైక్ రేట్ 308.1గా నిలిచింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే తన్మయ్ చౌదరి తన 74 బంతుల ఇన్నింగ్స్‌లో 43 బంతుల్లో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. తన్మయ్ తన ఇన్నింగ్స్‌లో 20 సిక్సర్లు బాదాడు. తన్మయ్ మాత్రమే కాదు, బరాఖంబా స్కూల్ కెప్టెన్ వరుణ్ శర్మ కూడా తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. ఈ ఆటగాడు 28 బంతుల్లో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 13 సిక్సర్లు, 6 ఫోర్లు బాదాడు. ఈ ఆటగాడి స్ట్రైక్ రేట్ 400గా నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వరుణ్, తన్మయ్ ఇన్నింగ్స్ వీడియోను షేర్ చేసింది. వరుణ్, తన్మయ్ ది ఇండియన్ స్కూల్ బౌలర్లను చిత్తు చేశారు. అయం మండల్ ఒక ఓవర్‌లో 42 పరుగులు ఇచ్చాడు. రుహాన్ బిష్ట్ 3 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఉత్కర్ష్ 3 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చాడు. అర్జున్ తారా 4 ఓవర్లలో 75 పరుగులు ఇచ్చాడు. బారాఖంబా ర్సెస్ ది ఇండియన్ స్కూల్ తలపడ్డాయి. సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన 'ది ఇండియన్ స్కూల్' జట్టు కేవలం 27 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో ఆరుగురు బ్యాటర్లు సున్నాకే వెనుదిరిగారు.

అక్షరకలం

# బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

## అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటున్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు . కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్(ఏపీ)లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

## అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చెప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ఈ మైదానం చూస్తుంటే చిన్ననాటి ఆటలు గుర్తొస్తున్నాయి

## పేద క్రీడాకారులకు ఎల్లవేళలా సహకారం

## వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలి

## నూతన స్టేడియం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతా

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## ఎన్ పి ఎల్ 6 విజేత డీకే వారియర్స్

## విజేతలకు బహుమతుల అందజేత

## బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్పీ శరత్చంద్ర పవర్

**అక్షరకలం నల్గొండ**

నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ ( ఎన్ పిఎల్6) క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా ముగిసింది. శనివారం ఫైనల్ కు చేరిన ఆదా సీసీ అండ్ డీకే వారియర్స్ టీంల మధ్య జరిగిన మ్యాచ్ లో డీకే వారియర్స్ టీం విజేతగా నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం మెరుగుపడుతుందని




అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున సహకరిస్తామని స్పష్టం చేశారు. అన్ని విధాలుగా ప్రధాన కేంద్రంగా ఉన్న నల్లగొండలో క్రీడలపరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి టోర్నమెంటును రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వంతో పాటు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్, సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా పేద క్రీడాకారులను ఆదుకుంటామని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్బాల్ లాంటి ఆటలు ఆడడానికి 10 ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలని అన్నారు. నూతన స్టేడియం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు..వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని, క్రీడలు ఆడటం వల్ల శారీరక సామర్థ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ మైదానంలో క్రికెట్ ఆటను చూస్తుంటే చిన్ననాటి మేము ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఎన్ పి ఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ విజేత డీకే వారియర్స్ కు ప్రథమ బహుమతిగా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షీల్డ్, రూ. 2,22,222 నగదు బహుమతిని అందజేశారు. రన్నర్ గా నిలిచిన ఆదా సి.సి జట్టుకు నల్లగొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున షీల్డ్, రూ. 1,11,111 నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్ మాన్ లకు షీల్డ్ తో పాటు నగదు బహుమతులను అందించారు. ఫైనల్ మ్యాచ్ ను తిలకించడానికి క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఎన్జీ కళాశాల ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ప్రదీప్ నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ముత్తినేని నాగేశ్వరరావు, బోనగిరి ప్రభాకర్, రంగా, పాలకూరి శ్రీధర్, నిర్వాహకులు, పాల్గొన్నారు.

# చిక్కడపల్లి , త్యాగరాయ గాన సభలో "ఈట్ క్లా " సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "విశ్వ తెలుగు వెలుగు " అవార్డ్స్ ప్రదానోత్సవం అవార్డ్స్ ప్రదానోత్సవం

**అక్షరకలం**






కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కలిగిన ప్రముఖులకు గుత్తా సుఖేందర్ రెడ్డి అవార్డ్స్ ప్రదానోత్సవం చేశారు. పేరిని ప్రకాష్ , మనస చెన్నప్ప , జిత్ మోహన్ మిత్ర , టి బాబు రావు , ఏ .సురేందర్ , న్యాయపతి రమేష్ , గార్లకు విశ్వ తెలుగు వెలుగు అవార్డ్స్ ని అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " తెలుగు భాషని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మనం ఇంగ్లీష్ ఎంత కష్టంగా నేర్చుకున్నామో నేటి పిల్లలు తెలుగు నేర్చుకుంటున్నారు. తమిళనాడు రాష్ట్రంలో తమిళ్ మాదిరిగా మన రాష్ట్రంలో కూడా తెలుగు భాషలోనే అన్ని కార్యక్రమాలు జరపాలని సూచిస్తున్నాం . రానున్న నూతన సంవత్సరం నుండి తెలంగాణ శాసన మండలి కార్యకలాపాలు అన్ని కూడా తెలుగులోనే నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వివిధ రంగంలో ప్రముఖులను సన్మానించుకోవడం శుభపరిణామం . ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

# ఆపద కాలంలో ఆపద్బాంధవు :108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం.

**అక్షరకలం నల్లగొండ**




నల్గొండలో 108 అంబులెన్స్ సేవలు మరింత మెరుగ్గా కొత్త టెక్నాలజీతో సేవలందిస్తుంది అందులో పని చేసే టెక్నీషియన్ పైలెట్స్ తమ యొక్క విధులను సరైన రీతిలో పేషెంట్ కి అవసరమైన నూతన టెక్నాలజీతో ప్రథమ చికిత్స చేయడం జరుగుతుంది ఈ సీజన్లో వచ్చే గుండెపోటు మరియు పక్షవాతానికి సంబంధించి సరైన సరైన సమయంలో స్పందించి వారికి మోతాదులో ఆక్సిజన్ మరియు వివిధ ఇంజక్షన్స్ ద్వారా వారిని త్వరగా స్పందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో 108 అంబులెన్స్ ఉంటుందని ప్రజలకు చేరువలో ఉంటాయని సూపర్వైజర్ మధు మరియు ప్రోగ్రామ్ మేనేజర్ సలీం ఆధ్వర్యంలో 108 సర్వీసులు నిరంతరాయంగా ప్రజలకు సేవలందిస్తున్నాయి...,ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆకస్మికంగా సంభవించే వరదలు అగ్ని ప్రమాదాల నివారణ పై నిర్వహించు మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ పై విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

**అక్షర కలం సూర్యాపేట**

అనుకోకుండా జరిగే వరదలు, అగ్ని ప్రమాదాలలో ప్రజలను అప్రమత్తం చేయటానికి మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ ఏర్పాట్ల పై శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కే నరసింహాతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకస్మిక వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సత్వర నివారణ చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయటానికి గాను తేది. 22-12-2025 న కోదాడ పట్టణంలోని షిరిడి సాయి నగర్ నందు మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో భాగంగా ఆకస్మికంగా



వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలి, వారి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అలాగే ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా వారిని ఎలా రక్షించాలో కండ్లకు కట్టినట్టుగా ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ ద్వారా ప్రదర్శించటం జరుగుతుందని, ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో రెవిన్యూ, అగ్నిమాపక, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటీ, స్పోర్ట్స్ అండ్ యూత్, ప్రజలను భాగస్వాములు చేయటం జరుగుతుందని,ఇలాంటి మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ వల్ల ప్రజలలో ఒక అవగాహన కలిగి వరదలు, విపత్కర పరిస్థితిలో తమను తాము రక్షించుకోవడంలో ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఇట్టి శాఖలు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ ను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. తదుపరి జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో పోలీసు శాఖకు కేటాయించిన విధులను పోలీస్ శాఖ పటిష్టంగా నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డీఈవో అశోక్, డీఎస్ఓ మోహన్ బాబు, అడిషనల్ సీఈఓ శిరీష, ఇరిగేషన్ వైద్య ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి: పోలీస్ కమిషనర్


**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**




:నేడు (21 వ తేదీన) జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ...ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం ఎ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా మడత వెంకట గౌడ్ 60వ జన్మదిన వేడుకలు.

ఇల్లందు /అక్షర కలం. ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు మడత వెంకట్ గౌడ్ 61 జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణంలోని అయితే ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. 60 కేజీల కేక్ తో కేకును పెద్ద తల్వార్ తో కట్ చేసి అభిమానులకు పంచారు. మడత రమా వెంకట్ గౌడ్ దంపతులను వెల్లువ గ వచ్చిన అభిమానులు పోటీపడి పెద్ద ఎత్తున పూలదండలు శాలువా బొకే లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్



మాట్లాడుతూ నాపై ఇంత అభిమానాన్ని చాటుతున్న ఏక్తా హౌస్ అభిమానులు, పట్టణ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, చేతనైనంత ప్రజలకు సేవ చేస్తూ, ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటూ నా జన్మను స్వార్థం చేసుకుంటా ను అని తెలిపారు. ఇల్లందు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన తెలిపారు. అనంతరం మూడువేల మందికి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దండు రామచంద్ర యాదవ్,ముంగునూరి రమేష్ గౌడ్, దండు సారయ్య ముదిరాజ్, జూనియర్ మన్నన్, ఇల్లందు ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజేశ్వర్, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

## అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

## మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..

## రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లాడఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు.మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ ఎ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక



# పిఒ ల సస్పెన్స్ ఎత్తి వేసి వెంటనే రీ ఇన్ స్టేట్ చేయాలి

## నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక



**అక్షరకలం నల్గొండ**

గ్రామపంచాయతీ చినకాపర్తి ఎన్నికలలో పోలింగ్ కౌంటింగ్ అన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారు. సర్పంచ్ సంబంధించి ఒక అభ్యర్థి కొన్ని బ్యాలెట్ పత్రాలు పొరపాటున కౌంటింగ్ కేంద్రంలోని వదిలివేయడం వల్ల ఆరోఓ ను సస్పెండ్ చేశారు. కానీ దీనికి సంబంధం లేని పదిమంది పీవో లను సస్పెండ్ చేయడం సరైనది కాదు. వారి సస్పెన్షన్ తొలగించి వెంటనే రీ ఇన్ స్టేట్ చేయాలని నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కోరింది. పిఆర్టియు టిఎస్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ సంఘాల కార్యచరణ సమితి సమావేశంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడారు. ఎన్నికల డ్యూటీలు అలాట్మెంట్ కూడా అసంబద్ధంగా ఉందని, ఎన్నికల విధులలో పాల్గొన్నటువంటి ఉద్యోగులకు ఇచ్చేటటువంటి గౌరవ బత్యం కూడా అన్ని జిల్లాల్లో ఒకే విధంగా లేకుండా వేరువేరుగా ఉన్నది. దీని సరిచేయాలని, 8 రోజులపాటు విధులు నిర్వహించినటువంటి స్టేజి 2 అధికారులకు కేవలం 2000 రూపాయలు ఇవ్వడం సమంజసం కాదని దాన్ని సరి చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది.ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గపరిచి అమలు చేయాలి, పెండింగ్లో ఉన్న 5 డి. ఎ లు వెంటనే ఇవ్వాలి. పెండింగ్ బిల్లులు అన్నిటిని చెల్లించాలి, హెల్త్ కార్డు అమలు చేయాలని, ప్రభుత్వ విద్యారంగానే బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఐక్య వేదిక బాధ్యులు డిమాండ్ చేశారు. ఉద్యమాల గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంగానే అన్ని ఉపాధ్యాయు సంఘాలు ఏకం కావడం ప్రారంభం అయ్యిందని ఇదే ఒరవడి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని దీనికి శ్రీకారం నల్లగొండ జిల్లా కేంద్రంలోనే జరిగిందని ఐక్యవేదిక సంఘాల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకులు, టిపిటిఎఫ్ జనార్ధన్, టిపియూఎస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు శ్రీరాములు, రామకృష్ణారెడ్డి పెన్షనర్స్ సంఘం మరియు వివిధ సంఘాల జిల్లా బాధ్యులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మేకల జాన్ రెడ్డి, పెరుమాళ్ళ వెంకటేశం, నిరంజన్ రెడ్డి, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి, నలపరాజు వెంకన్న, గాదె వెంకటరెడ్డి, చింతల విజయ్ కుమార్ రెడ్డి, గణేష్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన పాలేరు నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు: మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





**అక్షర కలం/ పాలేరు:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలని కోరారు. అధికార పార్టీ నుంచి మీకు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడవద్దు. మీ వెన్నంటి ఉండి పోరాడేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను.ఈ సర్పంచ్ ఎన్నికల ఫలితాలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైంది. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు.బిఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన ప్రతి గ్రామీణ ఓటర్‌కు ధన్యవాదాలు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా బిఆర్ఎస్ సర్పంచులు ఆదర్శవంతమైన పాలన అందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉత్తర, దక్షిణ భారత దేశానికి అనుసంధానం ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**కొత్త సంవత్సరంలో సంతోషదాకరమైన ట్రాఫిక్ ఫ్రీ నేషనల్ హైవే ప్రయాణం సంక్రాంతి నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తిధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్.ఓ.బీ నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశానికి అనుసంధానం చేసే ప్రత్యేక మార్గంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పై మంత్రి, అధికారులకు పపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి సంక్రాంతి నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు.ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, రాజమండ్రి వరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సంక్రాంతి నాటికి పూర్తియితే హైదరాబాద్ నుండి రాజమండ్రి వైజాగ్ వెళ్ళే వారు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి హైవే పై 150 కిలో మీటర్ల ప్రయాణం ఆదా అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నేషనల్ హైవే లు ప్రగతి బాటలు వేస్తాయి మంత్రి ధీమా వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో సంక్రాంతి నాటికి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.కొత్తసంవత్సరంలో కొత్త నేషనల్ హైవ్ పై ప్రయాణం సంతోషదాయకంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యథా ఎంపీడీవో తథా సిబ్బంది...

**సమయపాలన పాటించని ఎంపీడీవో...ఫీల్డ్ విసిట్ సాక్ తో డుమ్మా...**

**అడిగితే ఆరోగ్యం బాలేదంటూ సానుభూతి పొందే యత్నం...**

**ఎంపీడీవో కు ఇప్పటికీ గ్రామాల పేర్లు తెలవదు...**

**కొల్చారం, డిసెంబర్20( అక్షర కలం):-**






మండల కేంద్రమైన కొల్చారం ఎంపీడీవో రఫీకున్నీసా సమయపాలన పాటించడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఉదయం 11 దాటితే ఎంపీడీవో సీట్లోకి రారని, సాయంత్రం నాలుగు కాకముందే వెళ్లిపోతారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సైతం ఎంపీడీవో సహా పలువురు సిబ్బంది కార్యాలయానికి రాలేదు. ఫోన్ ద్వారా ఎంపీడీవోను సంప్రదించగా గత వారం రోజుల నుండి ఎలక్షన్ డ్యూటీ లో అధిక పనివత్తికి గురయ్యామని, అందుకే రెస్ట్ తీసుకుంటున్నట్లు చెప్పారు. శనివారం సైతం ఉదయం 11:30 దాటినా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోలేదు. ఫోన్ ద్వారా సంప్రదించగా జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఎంపీడీవో పనితీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలలో ఫీల్డ్ విజిట్ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి రాకుండా, ఫీల్డ్ విజి, ఉన్నతాధికారి కార్యాలయంలో ఉన్నానంటూ విధుల నుండి తప్పించుకు తిరుగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనులు సక్రమంగా చేయడం లేదంటూ ఎవరైనా ప్రశ్నిస్తే ఆరోగ్యం బాగా లేదంటూ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొల్చారం ఎంపీడీవోకు ఇప్పటికీ గ్రామంలోని పంచాయతీల పేర్లు కూడా తెలవదు అని విమర్శలున్నాయి. ఉన్నతాధికారులు ఎంపీడీవో కార్యాలయం పై కన్నేసి ఉంచి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

**అక్షరకలం నల్గొండ**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పెండింగ్ లో ఉన్న కేసులు,ప్రి లిటీగేషన్ కేసుల సెటిల్మెంట్ నిమిత్తం ఈ నెల 21 న (ఆదివారం) ఉదయం 10.30 గంటలకు నల్గొండ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ పురుషోత్తం రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించడం జరుగుతుందని, అందువల్ల జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చిట్యాల జడ్పీహెచ్ఎస్ లో 'పోషణ ఆహారోత్సవం

**చిట్యాల,: అక్షర కలం**

నల్గొండ జిల్లా చిట్యాల పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'పోషణ ఆహారోత్సవం' ను ఆహ్లాదకరంగా నిర్వహించారు.విద్యాశాఖ సూచన మేరకు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు బి.సుశీల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పోషణ ఆహారోత్సవం లో విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో తయారు చేసిన నువ్వుల లడ్డు,రాగుల లడ్డు,భక్ష్యాలు,జొన్నరొట్టెలు,బీట్ రూట్ దోస,పల్లిచిక్కి,ఆలు పరోటా,పన్నీర్ రోటి,మిల్లెట్స్ లడ్డు,బాలామృతలడ్డు,గులాబ్ జామూన్లు,పులిహోర,సేమియా లను ప్రదర్శించి వాటి తయారీతో పాటు ప్రయోజనాలను వివరించి రుచి చూపించారు.విద్యార్థుల కృషిని ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు అభినంధించారు.



## నూతన సర్పంచ్ గాఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం ను సన్మానించిన అయ్యప్ప భక్తులు



**అక్షరకలం రామన్నపేట**

మునిపప్పుల గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం ను శనివారం ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, పొన్న ఉప్పలయ్య, సూరపల్లి నాగరాజు, గజ్జల రాజు, గాదే గౌరీ శంకర్, శానకొండ శ్రీధర్, ఆళ్ల లింగస్వామి, జంపాల గిరిబాబు ఉన్నారు.

## ముచ్చటగా మూడవ సారి విజయం సాధించిన విజయ్

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 20 అక్షర కలం ప్రతినిధి:-మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలో శనివారం తమ్మిశెట్టి విజయ్ కుమార్ విజయం సాదించారు. ఈ ఎలక్షన్లో అభ్యర్థులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయా రమేష్ పోటీలో పాల్గొనగా మొత్తం ఓట్ల సంఖ్య 511, పో లైన ఓట్లు సంఖ్య 482, చెల్లని ఓట్లు 13, తమ్మిశెట్టి విజయ్ కుమార్ కు 300, రాగా, మాయ రమేష్ కు 169 వచ్చాయి, తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయ రమేష్ పై 131 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి విజయకుమార్ మాట్లాడుతూ.. మూడవసారి నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు నాపై మరింత బాధ్యత పెరిగిందని, ఇచ్చిన హామీలు తప్పకుండా శాయశక్తుల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన వ్యాపారస్తులకు, పోలీస్ శాఖకు, ప్రెస్ మిత్రులకు, అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రమాణ స్వీకారం చేయకముందే ప్రజాసేవలో నూతన సర్పంచ్ మల్లారెడ్డి

**అక్షర కలం రామన్నపేట**



కొమ్మాయిగూడెం వాస్తవ్యులు అయినా రేపాక బాలకృష్ణ సతీమణి రేపాక అనూష మరణించిన వార్త తెలుసుకొని, వారి కుటుంబాన్ని ఓదార్చి, తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు కుటుంబ సభ్యులకు అందచేసిన కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి. ఆయన వెంట ఉప సర్పంచ్ తిరుపాల ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కునూరు కృష్ణ, గణేష్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!





అక్షర కలం/ ఖమ్మం బ్యూరో:

పాలేరు : రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.అధికార హోదా మరచి..అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.– పాలేరు శోకసంద్రం...సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. “పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది” అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

### సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం, నిరసన

అక్షరకలం రామన్నపేట

మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంలోజాతీయ ఉపాధి హామీ




చట్టాన్ని జీ రామ్ జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటున అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నేరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు. సెలెక్ట్ కమిటీకి పంపాలన డిమాండ్ ను తిరస్కరించారు. ఇది పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు. పేదల కంచంలో మట్టి పోసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిజెపి విధానాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గౌరిగి సోములు, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం, అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి పాల్గొన్నారు.

# డిసెంబర్ 29 నుండి ప్రజావాణి యధాతధం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20:రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా డిసెంబర్ 22 సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ, డిసెంబర్ 29 నుండి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



# సత్తుపల్లి లో ధ్యాన అవగాహన ప్రదర్శన

### ప్రతిరోజు ధ్యానం చేస్తామని ప్రతిజ్ఞ.

### పాల్గొన్న ధ్యాన సంస్థలు, పలు విద్యా సంస్థల విద్యార్దులు, మరియు స్వచంద సంస్థలు.

### నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం

.అక్షర కలం/ సత్తుపల్లి

ప్రపంచ ధ్యాన దినోత్సవం (డిసెంబర్ 21) పురస్కరించుకొని శనివారం సత్తుపల్లి లో ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచంద సంస్థలు ఆధ్వర్యంలో ధ్యాన అవగాహన ప్రదర్శన పెద్ద ఎత్తున జరిగింది. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి పాత సెంటర్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిరోజు ధ్యానం చేస్తానని, మనసు ప్రశాంతంగా, సానుకూలంగా ఉంచుతామని,భావోద్రేకాలను






నియంత్రించుకుంటానని, శాంతి, సామరస్యం తో ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.సప్తరుషి మార్క్ బా పిరమిడ్ ధ్యాన మందిరం, రామచంద్ర మిషన్, రామకృష్ణ యోగ సమితి, బ్రహ్మకుమారిస్, సత్య సాయి సేవ సమితి , సత్తుపల్లి లయన్స్ క్లబ్ తదితర ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం2024 సంవత్సరం నుంచి డిసెంబర్ 21 న ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లిలో అవగాహన ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగి సమావేశంలో ధ్యాన, ఆధ్యాత్మిక ప్రముకులు మాట్లాడుతూ...ధ్యానం మనసును శాంతింపజేసి, ఏకాగ్రతను పెంచుతుందని ,ఒత్తిడి తగ్గుతుందని,ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుఇదనీ పేర్కొన్నారు.నేడు గుడిడిపాడు రోడ్లో గల పిరమిడ్ ధ్యాన మందిరంలో అన్ని ఆధ్యాత్మిక సంస్థల చే ధ్యాన కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# దిగజారుడు రాజకీయం చేసి ఓటమి పాలయ్యారు-

### సత్తుపల్లి కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేసిన సండ్ర

### సత్తుపల్లి కాంగ్రెస్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.

### సత్తుపల్లి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సత్తుపల్లి,వేంసూరు మండలాల బీఆర్ఎస్ సర్పంచ్‌లకు అభినందన సభలో...



అక్షర కలం/ సత్తుపల్లి

గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయాన్ని సాధించిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌లకు అభినందన సభను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సత్తుపల్లిలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో దాదాపు 15 గ్రామపంచాయతీల్లో తక్కువ తేడాతో ఓటమి ఎదురైనప్పటికీ, ప్రత్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా మార్చారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ని పక్కన పెట్టి కొందరు నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడి ఓటర్లను భయపెట్టారని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు.అన్ని అడ్డంకులు ఎదురైనా బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడి విజయాన్ని సాధించారని సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా 85 పంచాయతీల్లో పోటీ చేసి, 41 పంచాయతీల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని స్పష్టం చేశారు. గెలిచిన కొన్ని రెబల్స్ ను తమవాళ్లుగా చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ప్రతి విషయం ప్రజలు గమనిస్తున్నారని, ఫ్యాక్షన్ రాజకీయాల మాదిరిగా పాలన సాగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు.సర్పంచ్‌లందరూ రాజకీయాలకు అతీతంగా ప్రజల సేవకులుగా పనిచేయాలని సూచించారు. దేశంలోని 20 ఉత్తమ గ్రామపంచాయతీలలో 17 తెలంగాణకు రావడం మన గ్రామపాలన బలాన్ని చాటుతోందని అన్నారు. కానీ, గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ వ్యవస్థ కుప్పకూలిపోయిందని, ఆ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయడం మన అందరి బాధ్యతగా పేర్కొన్నారు.ఈ పోరాట స్ఫూర్తితో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలనే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

### రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20

:రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డిజిపి మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు – 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిసి, రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు,న్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్ లకు సన్మానం చేసిన ముదిరాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు

అక్షర కలం, సిద్ధిపేట్, డిసెంబర్ 20 :

గ్రామంలోని ప్రజలను కులమతాలకతీతంగా కలుపుకుపోయి గ్రామ అభివృద్ధిని చేస్తానని చిన్నకోడూరు గ్రామ నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. ముదిరాజ్ ఉత్సవ కమిటీ శనివారం రోజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ ఉప సర్పంచ్ కన్నా రెడ్డితో కలసి మాట్లాడుతూ చిన్నకోడూరు గ్రామ ప్రజలు కుల సంఘాలు కులమతాలకతీతంగా తనను సర్పంచ్ గా గెలిపించినందుకు సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు చూపిన ప్రేమను ఎప్పటికీ మర్చిపోనని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని ఈ ప్రేమాభిమానాలు పదవి కాలం పూర్తయి వరకు తనపై చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగటి శ్రీనివాస్ ముదిరాజ్, చెరుకు పెద్దలు, కోరబోయిన శ్రీనివాస్, అంబటి కనకయ్య, దయ్యాల మల్లేష్, కొత్త బాలరాజ్, రాగిరి కనకయ్య, కోరబోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సర్పంచులను సన్మానించిన హరీష్ రావు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల్లో బిఆర్ఎస్ లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజలకు మరింత చేరువై అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు నమ్మి ఓటు వేసినందుకు వారి ఆశలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచులు, గుంతపల్లి సర్పంచ్ అనంతరెడ్డి, సీనియర్ నాయకులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి.. ఏం బి. నర్సారెడ్డి

అక్షర కలం/ భద్రాచలం

కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని వంద రోజుల పని నూట ఇరవై ఐదు రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న వంద రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం



చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో అరవై శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు నలభై శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు.రెండు వెల నాలుగు లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు. తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు,యు జ్యోతి,అజయ్ కుమార్, కుంజ శ్రీనివాస్, ఎస్ ఉపేంద్ర,కోరాడ శ్రీనివాస్,ఏ. రత్నం, చుక్కా మాధవరావు, కొలగాని రమేష్, రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శి దుర్గారావు, సీత, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు..

## రాములోరి సేవలో తెల్లం.వెంకట్రావు





అక్షర కలం /భద్రాచలం

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా “మత్స” అవతారంలో స్వామి వారు దర్శనం మరియు ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుభద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు “మత్స అవతారం”లో స్వామి వారు భక్తులకి దర్శనం ఇచ్చారు. అనంతరం పురవీధుల్లో ఊరేగింపుగా మిథిలా స్టేడియంకు స్వామి వారి పల్లకిని తన భుజాల పై ఎత్తుకొని స్వామివారి సేవ కృపకు భాగస్వామిలైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి దామోదర్ ఈ కార్యక్రమంలో మండల అధికారులు, దేవస్థానం అధికారులు, మండల నాయకులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు, స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

ఏ ఎస్ పి, విక్రాంత్ కుమార్ సింగ్





అక్షర కలం/భద్రాచలం

పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించే లక్ష్యంతో, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో శనివారం ఉదయం భద్రాచలంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సుమారు వంద మంది పోలీసు సిబ్బందితో రాజపేట కాలనీ మరియు జగదీష్ కాలనీలలో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ దాడుల సందర్భంగా పోలీసులు సుమారు మూడు వందల ఇళ్లలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, స్థానిక నివాసితులకు భద్రతపై అవగాహన కల్పించారు. నేరాలను నియంత్రించడానికి మరియు సంఘవిద్రోహ శక్తుల కదలికలపై నిఘా ఉంచడానికి ఇటువంటి తనిఖీలు అవసరమని ఏఎస్పీ తెలిపారు. ఈ దాడుల సమయంలో, రాజపేట కాలనీలో పోలీసులు యనభై లీటర్ల మద్యం మరియు సరైన పత్రాలు లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో అరవై ఐదు ద్విచక్ర వాహనాలు, ఐదు ఆటోలు ఉన్నాయి. మొత్తం డెభై వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తమ వాహనాలను తిరిగి పొందడానికి యజమానులు అసలు పత్రాలను చూపించాలని వారు సూచించారు. కాలనీలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు దాక్కుని ఉన్నా లేదా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కోరారు. దాడులలో పట్టణ సీఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బృందం మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం నల్గొండ



గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను అందించవచ్చని ఆమె స్పష్టం చేశారు.

## సిపిఐలో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి

కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని





అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :

కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐ లో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామపంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ కుటుంబం లోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నా రు.మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర్ణచంద్రరావు, గుండాల నాగరాజు. మన్యం వెంకన్న అజ్మీర రాములు నాయక్, అజ్మీర శ్రీనివాస నాయక్ బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్పతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర కృష్ణ, తేజవత్ రమేష్. లచ్చిరాం పాల్గొన్నారు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష

నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:



ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్యనియామకాల ద్వారా సంస్థలో నియామకమయ్యే వారసుల కు సంబంధించిన ఓఎస్ఎల్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని,సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ యొక్క జీవన్ ప్రమాన్ (డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్) రెన్యూవల్ ల గురించి ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి/ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను నమోదు చేయటం విషయాల గురించి సమీక్షించి, కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు,ఎస్.వేంకటేశ్వర రావు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కే.ప్రవీణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం.శ్రీనివాస్, బి.రణదీప్ గౌడ్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్యామ్ కిరణ్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



## జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

జిల్లా పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి %–% జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసే బాధ్యతను సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు స్వీకరించి, యువతలో చైతన్యం కలిగించే విధంగా భాగస్వాములుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పర్యాటక రంగ అభివృద్ధి, ముక్కోటి సందర్భంగా నిర్వహించనున్న ఏరు రివర్ ఫెస్టివల్ను విజయవంతం చేయడానికి చేపట్టవలసిన చర్యలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి సమ్మేళనంగా ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందని అన్నారు. జిల్లాలోని పగిడేరు వేడి నీళ్లు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, కనిగిరి గుట్టలు, కిన్నెరసాని అడవీ ప్రాంతాలు వంటి అనేక విశిష్టమైన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పర్యాటక పటంలో స్థిరపరచడానికి విస్తృత స్థాయి ప్రచారం అత్యవసరమని అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకుల రాక పెరిగితే హోటళ్లు, రవాణా, హస్తకళలు, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని వివరించారు. పర్యాటక రంగంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను వీడియోలు, ఫోటోలు, కథనాల రూపంలో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరవేస్తే జిల్లాకు విశేష గుర్తింపు లభిస్తుందని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని సానుకూల సందేశాలతో జిల్లాను ప్రమోట్ చేయాలని సూచించారు. ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఏరు రివర్ ఫెస్టివల్ను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 22వ తేదీన బెండలపాడు లోని కనిగిరి గుట్టల ట్రెక్కింగ్, 23వ తేదీన కిన్నెరసాని రివర్ వాక్ ముత్తాపురం నుండి మొతలగూడెం బ్రిడ్జి వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల వాకింగ్ కార్యక్రమం, 24వ తేదీన పాల్వంచలోని శ్రీనివాస్ గిరి గుట్ట ట్రెక్కింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 26వ తేదీన దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్పలో సాయంత్రం 4.30 గంటలకు ట్రైబల్ ఈవినింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 27వ తేదీన భద్రాచలం గోదావరి నది ఒడ్డున సాంస్కృతిక కార్యక్రమాలు, ఆసక్తి గల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని తెలిపారు. 28వ తేదీన గోదావరి నది ఒడ్డున సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, 29వ తేదీన పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, 30వ తేదీన వైకుంఠ ద్వార దర్శనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం గోదావరి నది ఒడ్డున క్యాంపులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ఆసక్తి గల యువత, పర్యాటకులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు జిల్లాలో జరుగుతున్న పర్యాటక, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో భాగస్వాములై, విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. యువతను చైతన్యపరచే విధంగా సానుకూల దృక్పథంతో కార్యక్రమాలను ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇన్ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు.



## ”బోనగిరి లక్ష్మికి నివాళి” – ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత “చల్లా కృష్ణ

“అక్షర కలం/ దానవాయిగూడెం:




పాలేరు నియోజకవర్గంలో 59వ, డివిజన్ దానవాయిగూడెంకు, చెందిన బోనగిరి లక్ష్మి ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు “చల్లా కృష్ణ “ మృతుల కుటుంబాని పరామర్శించి , వారి కుటుంబానికి మనోదర్యాని నింప్పి సోమవారం”దశదిన కార్యక్రమానికి “ తమ వంతు సాయంగా “చల్లా కృష్ణ” 5,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ఎల్లప్పుడూ అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రంలో “చల్లా కృష్ణ” టీమ్, డివిజన్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని “చల్లా కృష్ణ” పేర్కొన్నారు.

## పి.ఎం.శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు క్విజ్ మరియు స్పెల్ బి కార్యక్రమం....



అక్షర కలం నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో శనివారం నాడు పి.ఎం.శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు క్విజ్ మరియు స్పెల్ బి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటరమణ ,సతీష్ కుమార్ , నరసింహారావు, వెంకన్న ,రేణుక , సంధ్యా , విజయ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడమే లక్ష్యం

### విద్యార్థులకు బహుమతులు పంపిణి

### నూతన సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్





అక్షరకలం చండూరు

చండూరు మండలం కొండాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన గిరి కరుణాకర్ గౌడ్ ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రకటించడం జరిగింది. అదే విధంగా 7వ తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చిన వారికి, రూ.5016, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి రూ.1000, 6వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి రూ.3016, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి రూ.1000 5వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి రూ.2016, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి రూ.1000 బహుమానంగా ప్రకటించడం జరిగింది. అదే విధంగా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి నోట్ బుక్ లు పంపిణీ చేస్తానని ప్రకటించారు. ఈ విషయం పై సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

## జంగంపల్లి లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



యాదాద్రిభువనగిరి అక్షరకలం

యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని శనివారం యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలోని చర్చిలో పాస్టర్ హేమలత జాహంగీర్ ఆధ్వర్యంలో "సెమీ క్రిస్మస్" వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట యేసు క్రీస్తు గురించి ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేసి గ్రామస్థులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా యేసు ప్రభువు లోక రక్షకుడై అందరినీ ఆరోగ్యంగా ఉండేలా చూడాలని కోరారు. జంగంపల్లి గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ హేమలత జాహంగీర్, పాస్టర్ పౌల్, పాస్టర్ ప్రకాష్, స్వామి దాసు, ఏసుదాసు,ఆంధ్రయ్య, ఆంటోనీ, సురేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించటం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

రోడ్డు ప్రమాదాలు నివారణ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ కమిషనర్ వికాస్ రాజ్ లతో కలిసి రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లు, రవాణా శాఖ, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అధికారులతో విడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్, రవాణా, రెవిన్యూ, ఆర్ %డ% బి, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుంటూ జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అలాగే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 26% మరణాలు, 9% ప్రమాదాలను తగ్గించడం జరిగిందని వచ్చే సంవత్సరానికి సంబంధించి అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఇట్టి సమస్యను పరిష్కరించే దిశగా 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వకూడదని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు, యువకులు తెలియజేసేలా పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ బస్సులు,లారీలు రోడ్డుపై ఆపకుండా ప్రక్కన ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ,పోలీస్,రెవెన్యూ, ఆర్ అండ్ బి, హెల్త్,ఇండస్ట్రియల్, పంచాయతీరాజ్ ఇంజనీర్, వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ లాంటి శాఖలు తమ కార్యచరణ ప్రణాళికను వచ్చే సోమవారం నాటికి అందించాలని ఆదేశించారు. మాసోత్సవాల్లో భాగంగా పాఠశాలలో, రెసిడెన్షియల్ స్కూల్లలో వ్యాచరచన పోటీలు,రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని అలాగే పిల్లలకు రోడ్లు ఏ విధంగా దాటాలో అవగాహన కల్పించాలని ఆర్టీసీ బస్టాండ్లలో వారంకు ఒక కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత పై ప్రజలకు, డ్రైవర్లకు అవగాహన కల్పించాలని బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, షీట్ బెల్ట్ ధరించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో



పనిచేసే అధికారులు, అలాగే కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని,వారం రోజులు మాత్రమే గడువు ఇవ్వటం జరుగుతుందని తర్వాత ఎవరైనా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోతే వారి వాహనాలను కలెక్టరేట్లోకి అనుమతించేది లేదని హెచ్చరించారు. మండల స్థాయి లో తహసీల్దార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాదాలపై కమిటీ ఏర్పాటు చేసి బ్లాక్ స్పాట్స్ గుర్తించి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్ ల దగ్గర ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారుల నుండి అనుసంధానం అయ్యే మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు,సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అలాగే రవాణా శాఖ అధికారులు లారీ డ్రైవర్లతో, స్కూల్ బస్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించి వాహనాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూడాలని అలాగే ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డ్రైవర్లకు హెల్త్ క్యాంపు లు నిర్వహించి టి బి లాంటి అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తోపాటు మందులు ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీలో స్కూల్ జోన్ లాంటి ప్రాంతాలలో ఆటోలు,రిక్షాలు, క్యాబ్ డ్రైవర్లకు నెమ్మిదిగా వెళ్లేలా మున్సిపల్ కమిషనర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సాండ్ టాక్సీ, మైనింగ్ వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉంటేనే రేడియం స్టికర్ అతికించాలని, పరిశ్రమలకు చెందిన వాహనాల డ్రైవర్లకు సరిపడే నిద్ర ఉండేలా డ్యూటీ లు ఇచ్చేవిధంగా యాజమాన్యం తో మాట్లాడితో చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలకి గురైన వారికి తక్షణమే చికిత్స అందించేందుకు 1.50 లక్షల రూపాయలు వారం రోజుల్లో సంబంధిత హాస్పిటల్ కు అందజేస్తుంది కాబట్టి రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులకు వెంటనే చికిత్స చేయాలని హాస్పిటల్ యాజమాన్యులను కోరారు. రాత్రి పూట పశువులు, కుక్కలు రోడ్లపై సంచరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు తగ్గిన చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ఏమైనా ప్రమాదాలు జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కు తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న భద్రత ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రాణాలను కాపాడినవారిమి అవుతామని ఇట్టి విషయాన్ని అధికారులు సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎస్పీ కే నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, పశుసంవర్ధన అధికారి శ్రీనివాసరావు, ఇండస్ట్రియల్ జిఎం సీతారాం,వెల్ఫేర్ అధికారులు శంకర్ నరసింహారావు వెల్ఫేర్ అధికారులు శంకర్, నరసింహారావు, దయానందరాణి, డీఈవో అశోక్ తదితరులు హాజరైనా రు.

# ఆర్థిక హక్కులపై అవగాహన అవసరం

### ఆన్ క్లైమెడ్ డబ్బును క్లైమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ఆర్థిక హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం ఉదయాదిత్య



భవన్ లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో ఆన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, షేర్లపై వచ్చే డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లైమ్‌లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లైమ్ చేయకుండా మిగిలిపోతున్నాయని అన్నారు. ప్రజలు తమ పేరుపై ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు, మర్చిపోయిన ఖాతాలు, నిలిచిపోయిన డివిడెండ్లు వంటి అంశాలపై తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పారు. కొందరు ఖాతాదారులు చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు, నామినేషన్ లేకపోవడం, కేవైసీ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో తమ సొంత డబ్బును పొందలేకపోతున్నారని, ఈ నేపథ్యంలో ప్రతి ఖాతాదారు తన బ్యాంకు ఖాతా వివరాలు అప్డేట్ చేసుకోవాలని, నామినీని తప్పనిసరిగా నమోదు చేయాలని,షేర్లు, మ్యూచువల్ ఫండ్లకు సంబంధించి డీమ్యాట్ ఖాతా వివరాలు సరైనవిగా ఉంచాలని, బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ సంస్థలు, పెట్టుబడి సంస్థలు గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆన్ క్లైమెడ్ డబ్బును క్లైమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని,ఇందుకు అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, కార్మికులు, రైతులు వంటి వర్గాలకు తమ పేరుపై ఉన్న పొదుపులు, పెట్టుబడులు, బీమా లాభాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించడంలో నల్గొండ జిల్లా మొదటి స్థానం లోకి రావడానికి బ్యాంకర్ల కృషి అభినందనీయమన్నారు. ఒక్క నల్గొండ జిల్లా బ్యాంకుల లోనే 66 కోట్ల రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటే, భారతదేశ మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిసి సుమారు 2500 కోట్లు రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటాయని, వాటిని వినియోగించుకోవాలనిచెప్పారు. మీ డబ్బు మీ సొంతం చేసుకోవాలని, దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు. సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒక ఖాతాదారునికి సంబంధించి 18 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడినందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రం, ప్రకాశం బజార్ లోని ఎస్బిఐ మేనేజర్ మైత్రిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. అలాగే మర్చిపోయిన తన అన్క్లైమ్డ్ ఖాతాలో ఉండిపోయి తిరిగి పొందిన ఖాతాదారునికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జిఎం ఎంజీ సుప్రభాత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఎస్బిఐ ఆర్ఎం శివకృష్ణ, టి జి బిఆర్ ఎం. విజయ్ కుమార్, నాబార్డిపిఎం వినయ్, ఎల్డిఎం శ్రామిక్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### - పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో

### -వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు

### టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి యు డబ్ల్యూ జె ఎఫ్) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

#### - త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు జీవో విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

#### ఇళ్ల స్థలాలపై స్పష్టత

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లో తుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

#### సమిష్టిగా ముందుకు సాగాలి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# డాక్టర్ భవాని సాగర్ కు వినతి పత్రం



నాంపల్లి అక్షర కలం

నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని సాగర్ గారికి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి ఇవ్వడం జరిగింది లెప్రసీ మూడు సంవత్సరాల నుండి పెండింగ్ సర్వే డబ్బులు మరియు ఎన్నికల్లో పాల్గొన్న డబ్బులు లెప్రసీ సర్వే మేము చెయ్యము తక్షణమే ఆశా వర్కర్ల అకౌంట్లో వెయ్యాలి సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ ఆశ వర్కర్లని ప్రతి పనిలో ప్రభుత్వ సర్వేల్లో పనిచేయించుకొని డబ్బులు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా సర్వే చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు చేయాలని అంటూ ఇబ్బందులకు గురి చేస్తూ మరియు ఎన్నికలు మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో డబ్బులు ఇవ్వకుండా ఆశా వర్కర్లు హాస్పిటల్లో శుభ్రం చేయాలంటూ లెట్ రూమ్ లు శుభ్రం చేయాలంటూ ఇది మీ బాధ్యత అంటూ చెప్పడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు లేదంటే మీరు ఆశా వర్కర్ కి 100 రూపాయలు చెల్లించి ఒక వర్కర్ ని పెట్టి పని చేయించాలి అనడం ఆందోళన కారణమని ఆమె అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం తప్పదని ఆమె అన్నారు వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల అధ్యక్షురాలు రామవత్ కవిత, కోరే లలిత, విజయలక్ష్మి, సిద్ర మమత,లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

# ఓడిన గెలిచిన ప్రజాసేవే నా లక్ష్యం




వలిగొండ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా నిలబడి ఓడిపోయిన కావటి ధనలక్ష్మి లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రజలు నా వెన్నంటూ ఉండి నన్ను ముందుకు నడిపించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను ఓడిన గెలిచిన ప్రజల తీర్పు ఎలా ఉన్నా ప్రజల మధ్యనే ఉంటా గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి వస్తే పరిష్కారం చేసే బాధ్యత నాది అంటూ ప్రజా సేవే నా లక్ష్యం, ప్రజల కోసమే నా జీవితం అంటూ ప్రజలకు ఏ ఆపద ఉన్న ఏ కష్టం ఉన్న నేను ఉన్నాను అని భరోసా కల్పిస్తున్నారు.

# వడ్ల సేకరణ ఓ యజ్ఞం :మాచన

అక్షరకలం చండూరు



కనీస మద్దతు ధర తో రైతుల నుంచి వడ్ల ను కొనుగోలు చేసే ప్రక్రియ ఓ యజ్ఞం వంటిదని, చిత్త శుద్ధి,శ్రద్ధ తో పని చేస్తేనే..విజయవతం అవుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం నాడు ఆయన చండూరు లో రైస్ మిల్లులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్రక్ షీట్ లను క్లియర్ చేసుకోవాలని సూచించారు.రైస్ మిల్లు యంత్రాంగంతో.. వడ్ల కొనుగోలు కేంద్రాల వారు సమన్వయం చేసుకుంటేనే ధాన్యం కొనుగోలు అనే యజ్ఞం నిర్విఘ్నంగా సకాలం లో పూర్తి అవుతుందని రఘునందన్ స్పష్టం చేశారు.

# 23న నల్గొండ కు కేటీఆర్ రాక

అక్షరకలం నల్గొండ

మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ఈనెల 23న నల్లగొండ కు రానున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొని నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులను సన్మానిస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే



జగదీశ్ రెడ్డి నల్గొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి లు స్థల పరిశీలన చేశారు. వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున ఉన్నారు.

# యూరియా, ఎరువులు సమయానికి, పారదర్శకంగా అందించడమే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**-యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సమయానికి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో "మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ" లో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకుని, నేరుగా సమీప డీలర్ వద్ద పొందే సౌకర్యం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు.ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని, ఎరువుల అక్రమ నిల్వలు, దళారుల బెడద తగ్గుతుందని చెప్పారు. యాప్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా యూరియా సరఫరా, పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందుతాయని స్పష్టం చేశారు.రైతులు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, భూమి వివరాలతో ఎరువులకై నమోదు చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు, డీలర్లు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ వ్యవస్థల ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు జిల్లా, మండల స్థాయి లో ఎంత యూరియా డీలర్ల దగ్గర ఉన్నదో ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.ఇది శాస్త్రీయమైన యాప్ అని, ఒక రైతుకు ఉన్న 5 ఎకరాల వ్యవసాయంలో ఎంతవరకు యూరియా అవసరామో ఈ యాప్ ద్వారా ఇస్తారన్నారు. ఈ యాప్ నిపుణులు తయారు చేశారని, చిన్న చిన్న మార్పు చేర్పులు అవసరమైనా, లేదా రైతులకు ఏమైనా సమస్యలుంటే ఏవో లేదా జెడిఎ దృష్టికి తీసుకురావాలనికోరారు. ఈ ఆప్ వల్ల బోగస్ కంపెనీలు లేకుండా, బ్లాక్ మార్కెట్ జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఆప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, వ్యవసాయ శాఖ మంచి అడుగు వేసిందని,అవసరమైతే రెవిన్యూ సిబ్బంది ని ఉపయోగించుకుంటామని తెలిపారు.ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని రైతులు ఉపయోగించుకొని రాష్ట్రంలో నల్లగొండ నెంబర్ వన్ స్థానాన్ని పొందే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరు శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఫెర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**- ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు**

**-ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి**

**- గత ఏడాది 7949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి**

**-నెలాఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలి**






**-కార్యక్రమ నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి**

**-భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించాలి**

**-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని ఆదేశం**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలని, రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 పై హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు భద్రత సామాజిక భద్రత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని మంత్రి అన్నారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమ నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్చంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. అని స్పష్టం ఆయన చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర స్థాయి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్ లు హాజరు కాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఏఎస్పి రమేష్, ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, రవాణా శాఖ డిటిసిపి వాణి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# డ్రగ్స్ రహిత జిల్లా కోసం సమిష్టిగా కృషి చేయాలి- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రిభువనగిరి అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుటకు అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధా కృష్ణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి లతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి పోలీస్ శాఖ ద్వారా 4 కేసులు, ఎక్సైజ్ శాఖ ద్వారా 1 కేసు మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.ఎవ్వరైనా మాదకద్రవ్యాల రవాణా వినియోగం చేస్తే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రచారం చేయాలన్నారు.అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.సమావేశంలో జిల్లా విద్యా శాఖ ఏ.డి ప్రశాంత్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలి -భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి



యాదాద్రిభువనగిరి అక్షరకలం



రైతులు, ఈ రబీ సీజన్లో తమ పంట అవసరాలకు కావలసిన యూరియా కొరకు మొబైల్ యాప్ (%టవతీఅశ్రీఅఓవతీ ఎశీశీనెఅఅస్త్ర ఖజూజూ%) ద్వారా దగ్గరలోని ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియా బుకింగ్ చేసుకొనడానికి అవకాశం ఉందని భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ మొబైల్ యాప్ పై అవగాహన కల్పించాలని కోరారు. వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పరిపాలన అధికారులు మొబైల్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, భువనగిరి మండల వ్యవసాయ అధికారులు, మరియు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలి - జిల్లా కలెక్టర్ హైమావతి





అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 :

మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహించడం మరియు అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు జిల్లాలోని జిల్లా సమాఖ్య, మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మొత్తం 25 మందిని మహారాష్ట్ర రాష్ట్రంలోనీ నాసిక్ లో గల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 3 రోజుల టూరు తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్ లో గల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వారు రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్నీ క్షుప్తంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డీఎం హరిబాబు, అదనపు డిఆర్డిఓ సుధీర్ బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా .



హైదరాబాద్: డిసెంబర్ 20,( అక్షర కలం న్యూస్):

రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని తన నివాసం లో తెలంగాణ నర్సింగ్ %జీూజ% అద్వర్యం లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గోన్నారు. వేడుకలలో భాగంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన కేక్ ను మంత్రి కట్ చేశారు. ఏసుక్రీస్తు జన్మదినం ప్రేమ , ఐక్యత ను చాటే పండుగ అన్నారు. శాంతి , సేవాభావం , సహనం తో సమాజం లో ప్రజలందరూ జీవించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా తన సందేశం లో వెల్లడించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాక్ ఛైర్మన్ సుజాత రాథోడ్ , అధ్యక్షులు శిరీష రాణి , సలహాదారులు నిర్మల , కోశాధికారిణి లక్ష్మి దేవి , కస్తూరి దేవి , కల్పన , శివ సాయి , విద్యాసాగర్ లు పాల్గోన్నారు .

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం....

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ....

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ దేవన్న గారి శేఖర్.....

కొల్చారం,డిసెంబర్ 20(అక్షర కలం):-

కొల్చారం గ్రామానికి చెందిన వర్గాల సత్యనారాయణ గారికి అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన సందర్భంలో వారికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి సహకారంతో శనివారం 58,500 చెక్కును కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగారి మల్లేశం గౌడ్, కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన గారి శేఖర్ చేతులమీదుగా కొల్చారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ నాకు అందించిన సీఎంఆర్ఎఫ్ చెక్ ద్వారా నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు రావుల రాజిరెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆశల శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ బాల్రాజ్, కలీం, సలీం, ఆయుబ్ అఖ్యాంశాం పెద్ది శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధి "గ్రామాభివృద్ధికి" హామీ

-సర్పంచులు సద్వినియోగం చేసుకోండి

పంచాయతీలు, అంగన్వాడీ భవనాలను నిర్మించుకునే అవకాశం

అద్దె భవనాలలో కొనసాగుతున్న 755 అంగన్వాడీ కేంద్రాలు, 100కు పైగా గ్రామపంచాయతీలు

- హరితవనాల పెంపుకు వీలు

రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన సర్పంచులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





ఉమ్మడి నల్గొండ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. కొత్తగా పంచాయతీ పాలకవర్గం కోలువుదీరనుంది. సర్పంచిగా ఎన్నికైనందుదు సంబరంగా ఉన్నా.. ప్రస్తుత పరిస్థితుల్లో పంచాయతీలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం సవాలే. ఈ పరిస్థితుల్లో (ఉపాధి హామీ పథకం) వికసిత్ భారత్ జి రామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీన్)) అండగా నిలుస్తుంది. పక్కగా ప్రణాళిక బద్ధంగా పనులు చేయించగలిగితే కూలీలకు ఉపాది కల్పించడంతో పాటు, పల్లెలను ప్రగతి దిశగా తీసుకుపోవచ్చు. గతంతో పోలిస్తే పథకంలో కొన్ని మార్పులు చేశారు. పథకం పేరు మార్చడంతో పాటు పని దినాలు వంద నుండి 125 కు పెంచారు. 266 పనులను గుర్తించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాటిపై సర్పంచులు దృష్టి సారించాలి.

### స్వచ్ఛ గ్రాములుగా....

గ్రామాలను సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్ జి రామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీన్)) లో అవకాశం ఉంది. మడుగుదొడ్ల నిర్మాణంలో అవసరమైన గుంతలను కులీలతో తవ్వించి, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించవచ్చు.

### నీటిని నిల్వ చేసుకునేలా....

సాగు భూముల్లో కందకాలు, ఊట కుంటలు, పాంపొండ్స్, చెక్ డ్యాములు, రాళ్లకట్టలు తదితర వాటిని ఏర్పాటు చేసుకోవడానికి వీలుంది. ముందుగా ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని పక్కగా పనులు పూర్తి చేస్తే భూగర్భ జలమట్టం పెరుగుతుంది.

### మొక్కలు నాటుదాం....

గ్రామాల్లో మొక్కలు నాటి హరిత వనం పెంపొందించేందుదు వీలుంది. పంచాయతీల్లో నర్సరీ అందుబాటులో ఉంది. గుంతలు తవ్వడం మొదలు, మొక్కలను నాటేంచుకు, పోషణకు కూడా డబ్బులు ఇస్తున్నారు.

### సాగుకు ఊతం....

గ్రామాల్లో చెరువులు, చెక్ డాం, ఊట కుంటలు, ప్రాజెక్టు కాల్వల్లో నుంచి పూడిక తీసుకునేందుకు అవకాశం ఉంది. కూలీలతో పనులు చేయిస్తే ఆటు వారికీ ఉపాధి చూపడంతో పాటు నీటి వనరులను బాగు చేసుకోవచ్చు.

### దారి' చూపండి...

గ్రామం నుంచి ఇతర గ్రామాలకు, పంట పొలాలకు దారులు లేని ప్రాంతాలకు వికసిత్ భారత్ జి రామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీన్)) కింద పోలం బాటలు వేసుకోవచ్చు. ఎడ్లబండ్లు, ఇతర వాహనాలు వెళ్లేందుకు వీలవుతుంది. గ్రామంలో పంచాయతీ, ఆంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం లేకుంటే ఉపాధి హామీ పథకంలో నిర్మించుకునే వీలుంది.

### వరిని సంప్రదించాలి....

వికసిత్ భారత్ జి రామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీన్)) అమలు చేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేకంగా సిబ్బంది ఉంటారు. జిల్లాలో పీడీతో పాటు ఏపీడీ, మండలాల్లో ఏపీఓ, సాంకేతిక సహాయకులు (టెక్నికల్ అసిస్టెంట్), గ్రామాల్లో క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్) ఉంటారు. మండల అబివృద్ధి అధికారి పర్యవేక్షణలో పనుల గుర్తింపు ఎంపిక, ఆమోదం, మంజూరు ఉంటాయి.

### 47.08 లక్షల పని దినాలు పూర్తి....

నల్గొండ జిల్లా లో మొత్తం జాబ్ కార్డులు 3.53 లక్షల ఉండగా వికసిత్ భారత్ జి రామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీన్)) లో కూలీలు 7.33 లక్షలు ఉన్నారు. ఈ ఏడాది లక్ష్యం 86 లక్షల పని దినాలు కాగా ఇప్పటివరకు 47.08 లక్షల పని దినాలను కల్పించారు. నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 100 కు పైగా అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. ఇక నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు ఉండగా అందులో సుమారు 100కు పైగా అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. జిల్లాలో 2093 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 633 కేంద్రాలు సొంత భవనాలలో కొనసాగుతూ ఉండగా 755 అద్దె భవనాలలో, 705 ఫ్రీ రెంట్ భవనాలలో కొనసాగుతున్నాయి.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత....

రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.....

రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్....

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.....

హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

మెదక్, డిసెంబర్ 20(అక్షరకలం):-

రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల పై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

### - అవగాహన సదస్సులు నిర్వహిస్తాం.....- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్...

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు 9 సార్లు నిర్వహించామని,ఇంకా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ మహేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్,ఆర్ టి సి డిపో మేనేజర్ ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955